శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు మాఘ మాసం - శుక్లపక్షం సూర్యోదయం - ఉ. 6:47 సూర్యాస్తమయం - సా. 6:13 తిథిః పౌర్ణమి రా. 7:27 వరకు తరువాత పాడ్యమి సంస్కృత వారం సౌమ్య వాసరః నక్షత్రం ఆశ్లేష రా. 7:35 వరకు తరువాత మఖ యోగం సౌభాగ్య ఉ. 8:05 వరకు కరణం విష్టి ఉ. 7:05 వరకు బవ రా. 7:27 వరకు వర్జ్యం ఉ. 7:55 నుండి ఉ. 9:35 వరకు దుర్ముహూర్తం మ. 12:07 నుండి మ. 12:53 వరకు రాహుకాలం మ. 12:30 నుండి మ. 1:56 వరకు యమగండం ఉ. 8:13 నుండి ఉ. 9:39 వరకు గుళికాకాలం ఉ. 11:04 నుండి మ. 12:30 వరకు బ్రహ్మముహూర్తం తె. 5:11 నుండి తె. 5:59 వరకు అమృత ఘడియలు సా. 5:59 నుండి రా. 7:39 వరకు అభిజిత్ ముహూర్తం లేదు

e-paper

# ఈ -కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

**దయచేసి నా మాటలను వక్రీకరించొద్దు**

అనసూయ విజ్ఞప్తి

సినీ కబుర్లు



బుధవారం | 12-2-2025 | హైదరాబాద్ | e-kaburu.com



## ఉద్యోగాలు పోతాయనడం

# సరికాదు

- ప్రపంచ ఏఐ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ ప్రసంగం
- కృత్రిమ మేధస్సు ప్రయోజనాలు, నష్టాలపై హెచ్చరిక
- ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లో కీలక పాత్ర
- ఏఐ వల్ల ఉద్యోగాలు పోవడం కాదని, కొత్త ఉద్యోగాలు ఏర్పడతాయని స్పష్టం
- భారత్ డిజిటల్ మార్కెట్, వాణిజ్యంలో ముందుకు దూసుకెళ్తోందని వ్యాఖ్య
- సైబర్ సెక్యూరిటీ, తప్పుడు సమాచారం, డీప్‌ఫేక్‌లపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం
- భారత్ 1.4 బిలియన్లకు పైగా ప్రజలకు డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను విజయవంతంగా అందించిందని ప్రధాని హైలైట్
- మానవాళి భవిష్యత్‌ను నిర్ణయించే ఏఐ యుగంలో భారత్ కీలకపాత్ర పోషిస్తుందని మోదీ అభిప్రాయం

**భారత ప్రధాని 'నరేంద్ర మోదీ' పారిస్‌లో నిర్వహించిన ప్రపంచ ఏఐ శిఖరాగ్ర సమావేశంలో ప్రసంగించారు. ప్రజల జీవితాల్లో కృత్రిమ మేధస్సు ఎలా కీలక పాత్ర పోషిస్తుందనే దాని గురించి వివరించారు. ఏఐ ప్రయోజనాలను మాత్రమే కాకుండా.. నష్టాలను కూడా కలిగిస్తుందని, జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.**

**ఈ-కబురు,పారిస్**

ఫిబ్రవరి 11 : ఏఐ జీవితాల్లో ఎన్నో మార్పులు తీసుకువచ్చింది. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం వంటి అనేక రంగాల్లో ఏఐ పాత్ర కీలకం. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల కోసం.. ప్రయాణాన్ని సులభంగా, వేగవంతం చేయడానికి ఏఐ సహాయపడుతుందని మోదీ అన్నారు. (మిగతా 2 వ పేజీలో)





## ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్లలో

# కొన్ని లోపాలున్నాయి

**వర్గీకరణను స్వాగతించినా, కొన్ని లోపాలను సవరించాలని మందకృష్ణ మాదిగ డిమాండ్**



**ఎస్సీ వర్గీకరణబీ రిజర్వేషన్లలో కొన్ని లోపాలున్నాయన్నారు ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ. దీనిలో భాగంగానే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలతో సమావేశమైనట్లు మందకృష్ణ తెలిపారు. సీఎం రేవంత్‌తో సుదీర్ఘంగా చర్చించిన తర్వాత సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కలిసినట్లు మీడియాకు తెలిపారు.**

- గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం
- సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు
- అసెంబ్లీలో తీర్మానం చేసిన సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు
- ఏ, బీ, సీ గ్రూపుల విభజనతో కొన్ని కులాలకు అన్యాయం
- మాదిగలకు 9% రిజర్వేషన్‌ను 11%కు పెంచాలని విజ్ఞప్తి
- నేతకానీలను 'సీ' గ్రూప్‌లో చేర్చడంతో అన్యాయం జరిగే ప్రమాదం
- బేడ బుడగ జంగాలను 'ఏ' గ్రూప్‌లో ఉంచడంపై అభ్యంతరం
- అభివృద్ధి చెందిన మాలలకు జనాభా నిష్పత్తి కంటే ఎక్కువ రిజర్వేషన్
- ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీకి విజ్ఞప్తి
- ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 11 : 'గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతుంది. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేసిన సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు. వర్గీకరణను స్వాగతిస్తున్నాం...కానీ వర్గీకరణ, రిజర్వేషన్లలో కొన్ని లోపాలు ఉన్నాయి. వెనకబడిన కులాలను ఏ గ్రూప్‌లో కలపాలి అనేదానిపై సీఎం రేవంత్‌తో చర్చించాం. (మిగతా 2 వ పేజీలో)



## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవానికి

# ఆ ముగ్గురు మంత్రులు కుట్రలు

**భారాస కార్యకర్తలు ప్రజా సమస్యలపై పోరాడుతున్నారు**

- భారాస నాయకులు ఈ కుట్రలను అడ్డుకుంటారని స్పష్టం
- 2014 తర్వాత ఖమ్మంలో భారాస ప్రభుత్వం అభివృద్ధి సాధించిందని కేటీఆర్ వ్యాఖ్య
- తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసగించి అధికారంలోకి వచ్చిందని ఆరోపణ
- వరద సమయంలో ఖమ్మం మంత్రులు ప్రజలకు ఉపయోగపడలేదని విమర్శ
- కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపు
- త్వరలో ఖమ్మం పర్యటనకు వస్తానని కేటీఆర్ ప్రకటన



**పార్టీ మారిన ఎమ్మెల్యేలకు**

## ప్రజలే బుద్ధి చెబుతారు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



**అర్హులైన ప్రతి పేదవాడికి**

## ఇందిరమ్మ ఇల్లు

రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



## ఒక్క క్షణం కూడా

# కరెంట్ పోకూడదు..

- డిప్యూటీ సీఎం భట్టి భట్టి విక్రమార్క ఆదేశం
- అవసరమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- రానున్న వేసవికి విద్యుత్ సరఫరా ప్రణాళికపై సమీక్ష
- వేగంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు ఆదేశాలు
- గత వేసవిలో విద్యుత్ డిమాండ్ విశ్లేషణ, ప్రస్తుత పరిస్థితుల సమీక్ష
- క్షేత్రస్థాయిలో అవసరాలను తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం
- వినియోగదారులకు విద్యుత్ సమస్యలపై అవగాహన కల్పించాలి
- విద్యుత్ శాఖలో సమర్థంగా పనిచేసిన వారికి అవార్డులు
- ఎమర్జెన్సీ విద్యుత్ సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలి
- విద్యుత్ సమస్యల పరిష్కారానికి డయల్ 1912 సేవలపై ప్రచారం

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 11 : రానున్న వేసవిలో డిమాండ్ మేరకు విద్యుత్తును అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ (మిగతా 2 వ పేజీలో)

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

- రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్
- ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటాం
- మొదటి విడతగా అతి నిరుపేదలకు ఇండ్ల మంజూరు
- రెండో విడతలో బండల ఇండ్లను గుర్తించి మంజూరు
- ఇల్లు లేని ప్రతి పేదవాడికి నిర్మాణం చేసేందుకు ప్రభుత్వ చర్యలు
- అర్హులైన ప్రతి ఒక్కరికీ క్రమంగా ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం
- ప్రభుత్వ నిర్ణయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచన
- లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత, అవకతవకలపై కట్టుదిట్టమైన చర్యలు





**ఈ-కబురు,వికారాబాద్**

ఫిబ్రవరి 11 : అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహానికి శాసన సభాపతి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణం చేసుకునేందుకు పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. ముందుగా రాష్ట్రంలోని అతి నిరుపేదలైన ప్రజలకు మొదటి విడతగా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో ప్రాధాన్యత క్రమంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు.


ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందిస్తూ, ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.

రెండో విడతలో బండలు కలిగి ఉన్న ఇండ్లను గుర్తించి వారికి కూడా ప్రభుత్వం సహాయం చేస్తుందని ఆయన తెలిపారు. ఇండ్ల కోసం ఎంపిక చేసే లబ్ధిదారుల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన వారిని ఎంపిక చేసి లబ్ధి చేకూరే విధంగా అధికారులు, నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సభాపతి సూచించారు.

ఈ భూమి పూజ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డీఓ వాసు చంద్ర, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణయ్య, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టిఏ సభ్యులు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు పోతాయనడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)



ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయనడం సరైంది కాదు.సాంకేతిక అనేది నైపుణ్యం పెంచుకునేవారికి ఓ మంచి అవకాశం. కాలానుగుణంగా ఉద్యోగాల స్వభావం మారుతుంది. కొత్త రకాల ఉద్యోగాలు పుట్టుకొస్తాయని మోదీ అన్నారు. డిజిటల్ మార్కెట్, వాణిజ్యం దిశగా భారత్ ముందుకు దూసుకెళ్తోంది. పాలించడం అంటే ప్రత్యర్థులను ఎదుర్కోవడం, ప్రమాదాలు రాకుండా చూసుకోవడం మాత్రమే కాదు.. కొత్త ఆవిష్కరణలకు అవకాశం కల్పించడం కూడా. అప్పుడే దేశం ఇంకా అభివృద్ధి చెందుతుంది.ఏఐ యాక్షన్ సమ్మిట్‌కు అధ్యక్షత వహించిన ప్రధాని మోదీ.. ఏఐకి భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని గణాంకాలతో సహా వివరించారు. అలాగే “మంచి కోసం ఏఐ.. అందరికీ ఏఐ” ఇదే భారత్ నినాదమని ఆయన ప్రకటించారు. సైబర్ సెక్యూరిటీ, తప్పుడు సమాచారం, డీప్‌ఫేక్‌లకు సంబంధించిన ఆందోళనలను పరిష్కరించుకోవాలి. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలి. అవసరమైన అప్లికేషన్‌లను సృష్టించాలని అన్నారు

టెక్ పరిశ్రమలో భారతదేశం సాధించిన విజయాలను కూడా ప్రధాని మోదీ.. ఈ వేదికపై హైలైట్ చేశారు. చాలా తక్కువ ఖర్చుతో 1.4 బిలియన్లకు పైగా ప్రజలకు డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను విజయవంతంగా నిర్మించామని అన్నారు. మేము మా డేటా సాధికారత, రక్షణ నిర్మాణం ద్వారా డేటా శక్తిని అన్‌లాక్ చేసాము. డిజిటల్ వాణిజ్యాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా.. అందరికీ అందుబాటులోకి తెచ్చామని ఆయన అన్నారు. మనం మానవాళి గమనాన్ని రూపొందించే యుగం ప్రారంభంలో ఉన్నామని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజలే బుద్ధి చెబుతారు



**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 11 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను తెలంగాణ మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య కలిశారు. మంగళవారం ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. స్టేషన్ ఘన్‌పూర్‌కు ఉప ఎన్నిక రావడం ఖాయమని అన్నారు. ఆ ఉప ఎన్నికల్లో రాజయ్య గెలుపును ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల్లో పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలకు ప్రజలు తప్పకుండా బుద్ధి చెబుతారని అన్నారు. ఇదిలా ఉండగా.. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ దాఖలైన మూడు వేర్వేరు పిటిషన్లపై ఇప్పటికే సుప్రీంకోర్టులో విచారణ సైతం జరిగింది.

పార్టీ మారిన ఎమ్మెల్యేల్లో పోచారం శ్రీనివాసరెడ్డి, ఎం.సంజయ్ కుమార్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరెకపూడి గాంధీ, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరిలు ఉన్నారు.

## మెట్రో రైలు విస్తరణపై హైకోర్టులో పిల్



- తెలంగాణ హైకోర్టులో మెట్రో విస్తరణకు వ్యతిరేకంగా పిల్
- పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై అభ్యంతరం
- చారిత్రక కట్టడాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన
- మెట్రో విస్తరణకు నిపుణుల బృందం ఆమోదం పొందాలని పిటిషనర్ విజ్ఞప్తి
- హైకోర్టు ఫిబ్రవరి 17న తదుపరి విచారణ వాయిదా

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 11 : హైదరాబాద్ మెట్రో విస్తరణకు వ్యతిరేకంగా తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలైంది. ఏపీడబ్ల్యూఎఫ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, హైదరాబాద్ మెట్రో ఎండీ, వక్ఫ్ బోర్డు సీఈవోలను ప్రతివాదులుగా చేర్చారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. చారిత్రక కట్టడాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణం చేపడుతున్నారని పేర్కొంటూ.. పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై ఏపీడబ్ల్యూఎఫ్ అభ్యంతరం వ్యక్తం చేసింది.తెలంగాణ వారసత్వ చట్టం 2017 ప్రకారం.. చారిత్రక కట్టడాలను రక్షించాలని పేర్కొంది. పాతబస్తీ ప్రతిపాదిత మెట్రోమార్గం సమీపంలో చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్, పురానా హవేలి, మొఘల్ పురా సమాధులు వంటి చారిత్రక కట్టడాలు ఉన్నాయని వివరించింది.మెట్రో రైలు నిర్మాణం కారణంగా ఈ స్మారక చిహ్నాలకు నష్టం జరిగే ప్రమాదం ఉందని పేర్కొంది. హైదరాబాద్ మెట్రో విస్తరణ కోసం తదుపరి పనులు చేపట్టే ముందు హైకోర్టు లేదా నిపుణుల బృందం ఆమోదం పొందాలని కోరింది. అప్పటివరకు పనులను నిలిపివేయాలని ఏపీడబ్ల్యూఎఫ్ హైకోర్టును విజ్ఞప్తి చేసింది. ఫిబ్రవరి 17న హైకోర్టు ఈ విషయంపై తదుపరి విచారణకు ఆదేశిస్తూ వాయిదా వేసింది.

## ఫోన్ చూడొద్దని మందలించిన తల్లి.. ఉరివేసుకొని కొడుకు ఆత్మహత్య

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

ఫిబ్రవరి 11 : ఫోన్ చూడవద్దని తల్లి మందలించడంతో కొడుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ లిమిట్స్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మియాపూర్ లోని న్యూ హఫీజ్‌పేట్ మార్తాండనగర్‌లో రత్నప్రభ తన కుమారుడు శౌర్యసింగ్(17), ఇద్దరు కూతుర్లతో కలిసి నివాసం ఉంటుంది. రత్నప్రభ స్థానికంగా ఉన్న ఓ బ్యూటీ పార్లర్ లో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. ఈమె కుమారుడు శౌర్యసింగ్ ఓపెన్‌లో పదవ తరగతి చదువుతున్నాడు. సోమవారం సాయంత్రం శౌర్యసింగ్ ఫోన్ పట్టుకొని కూర్చొవడంతో.తల్లి మందలించింది. దీంతో శౌర్యసింగ్ బెడ్ రూంలోకి వెళ్లి తలుపు వేసుకున్నాడు. రాత్రి 8:30 గంటల సమయంలో కుటుంబ సభ్యులు తలుపులు కొట్టగా తీయకపోవడం, ఎంత పిలిచినా స్పందన లేకపోవడంతో తలుపును బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా శౌర్యసింగ్ ఫ్యాన్ కు చున్నీతో ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే కుటుంబ సభ్యులు కొండాపూర్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు డాక్టర్లు ధ్రువీకరించారు. మియాపూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఒక్క క్షణం కూడా కరెంట్ పోకూడదు..

(మొదటి పేజీ తరువాయి)

సచివాలయంలో పరిధిలోని విద్యుత్ అధికారులతో వేసవిలో విద్యుత్ సరఫరా ప్రణాళిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు. గత వేసవిలో వచ్చిన విద్యుత్ డిమాండ్, రానున్న వేసవిలో ఏ మేరకు విద్యుత్తు డిమాండ్ ఉంటుంది.. అందుకు తగిన విధంగా అధికారులు చేసుకున్న ప్రణాళికల వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు. క్షేత్రస్థాయిలో అవసరాల మేరకు అధికారులు కోరిన అన్ని వసతులు కల్పించిన నేపథ్యంలో రానున్న వేసవిలో క్షణం కూడా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా అనేది సున్నితమైన అంశం, నిత్యవసరం కూడా ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని నిరంతరం అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అన్నారు. వేసవి ప్రణాళికపై అన్ని స్థాయిల్లో అధికారులు వెనువెంటనే సమావేశం నిర్వహించుకుని క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఏ రీతిలో సన్నద్ధంగా ఉన్నారు, వినియోగదారులకు సైతం అవగాహన కల్పించాలి అన్నారు. విద్యుత్ శాఖలో లైన్మెన్ మొదలు విద్యుత్ శాఖ మంత్రి వరకు ఒక కుటుంబంలో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఏ సమస్య వచ్చినా వెంటనే పై అధికారికి ఫోన్ చేయాలని వారు స్పందించని పక్షంలో ఆపై అధికారికి అలా నాకు కూడా ఫోన్ చేయవచ్చని సిబ్బందికి డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. మీకు క్షేత్రస్థాయిలో కావలసిన వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం, ఏదైనా అడగవచ్చని అధికారులకు డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఎమర్జెన్సీ వాహనాల ద్వారా కొనసాగుతున్న విద్యుత్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు కోరిన అన్ని అనుమతులు ఇచ్చాం, మార్చి మొదటి తేదీ నాటికి సబ్ స్టేషన్ల నిర్మాణం ఇతర పనులు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాలుగా సబ్ స్టేషన్ లపై పెరుగుతున్న లోడ్ భారం వివరాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు.బాగా పని చేసే వారికి ప్రోత్సాహకంగా అవార్డులు సైతం ఇచ్చే కార్యక్రమాన్ని విద్యుత్ శాఖలో ప్రారంభించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. మొన్నటి భారీ వరదల సమయంలో అర్ధరాత్రి కూడా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు సిబ్బంది తీవ్రంగా శ్రమించారని అటువంటివారిని గుర్తించాలని డిప్యూటీ సీఎం అన్నారు. విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులపై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం కోరారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్,



ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తి ఈ రంగంలో ప్రపంచంలో వస్తున్న మార్పులపై సిబ్బందికి అవగాహన అవసరమని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేసిన డయల్ 1912 కు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆదేశించారు. ఇలాంటి సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రతి వినియోగదారునికి తెలిసేలా వారి మొబైల్ నెంబర్ కు 1912 ఎస్ఎంఎస్ చేయాలని, కరెంటు బిల్లు పైన సైతం 1912 సేవల గురించి ప్రచురించాలని ఆదేశించారు. ఈ విభాగాన్ని పటిష్టం చేసేందుకు సిబ్బంది సంఖ్య పెంచడం, సాంకేతికంగా అదనపు హంగులు కల్పించేందుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్టోర్స్ లో అందుబాటులో ఉన్న సామాగ్రి, రాబోయే రోజుల్లో డిమాండ్కు తగిన విధంగా చేసుకుంటున్న ఏర్పాట్లపై వివిధ విభాగాల్లో ఉన్న సీఈలతో ప్రత్యేకంగా డిప్యూటీ సీఎం సమీక్ష చేశారు. గత ఏడాదికి వస్తున్న సమస్యల్లో తేడాలు, ఫిర్యాదులు తగ్గడానికి చేపట్టిన చర్యలను అధికారుల ద్వారా డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు.



## ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్లలో కొన్ని లోపాలున్నాయి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను ఏ,బీ,సీలుగా వర్గీకరణ చేసింది. దీనివల్ల కొన్ని కులాలకు అన్యాయం జరుగుతోంది.ఎస్సీలలో అత్యధికంగా మాదిగలు ఉన్నారు.ఎస్సీ వర్గీకరణలో ప్రభుత్వం ఆమోదించిన నివేదికలో లోపాలను సవరించి అన్ని కులాలకు న్యాయం చేయాలని కోరుతున్నాం.కొన్ని కులాలు జనాభా లేక పోయినా వారిని మొదటి గ్రూప్‌లో ఒక శాతం రిజర్వేషన్ల ఇచ్చారు. వెనకబడిన మాదిగ కులానికి రిజర్వేషన్లు అన్యాయం జరిగింది.ఎక్కువ జనాభా ఉన్న నేతకానీలను మాలలు ఉన్న సి గ్రూప్ లో వేయడంతో వారికి అన్యాయం జరిగే ప్రమాదం ఉంది. రాష్ట్రంలో ఎక్కువ జనాభా ఉన్న మాదిగలే మాలలతోని తట్టుకోలేక పోయారు. ఎక్కువ జనాభా ఉన్న బేడ బుడగ జంగాలను అత్యధికంగా వెనుకబడిన ‘ఏ’ గ్రూపులో వేశారు. అధిక జనాభా ఉన్న మాదిగలకు గ్రూప్‌లో 9 శాతం రిజర్వేషన్ల ఇచ్చారు. దాన్ని 11 శాతానికి పెంచాలని సీఎంను కోరాం.అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన మాలలకు జనాభా నిష్పత్తి కంటే ఎక్కువ శాతం రిజర్వేషన్ కేటాయించారు.గతంలో బి అండ్ సి గ్రూప్ లో ఉన్న మన్నే కొలుపులవాండ్లు పంబాడ, పంబాల, పంపండ కులాలను గ్రూప్ సిలో ఉంచాలి.ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీకి విజ్ఞప్తులు చెప్పాం. ఎస్సీ వర్గీకరణలో అన్ని కులాలకు న్యాయం జరగాలన్నదే మా లక్ష్యం.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కూడా కలుస్తాం’ అని మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవానికి ఆ ముగ్గురు మంత్రులు కుట్రలు



**ఈ-కబురు,ఖమ్మం**

ఫిబ్రవరి 11 : పోలీసులను అడ్డం పెట్టుకొని ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవానికి కుట్రలు చేస్తున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఆ కుతంత్రాలను గులాబీ దండు అడ్డుకుంటుందన్నారు. ఖమ్మం జిల్లాలో 2014 తర్వాత భారాస ప్రభుత్వం అసాధారణ అభివృద్ధి చేసిందని, పువ్వాడ అజయ్ వంటి మంచి నాయకుడు ఓడిపోవడం బాధాకరమని అన్నారు. హైదరాబాద్‌లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నివాసంలో జరిగిన ఖమ్మం జిల్లా భారాస నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు.

“తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చింది. జిల్లాలోని ప్రత్యేక రాజకీయ సమీకరణాల వల్ల భారాసకు నష్టం జరిగింది. ఓడిపోయినా కూడా ప్రజలకు కష్టం వస్తే భారాస నాయకులు, శ్రేణులు ఏడాది కాలంగా ప్రజలకు అండగా ఉంటున్నారు. ఖమ్మంలో ఇటీవల వరదలు వస్తే ప్రజలకు పువ్వాడ అజయ్ గుర్తుకొచ్చారు. డిప్యూటీ సీఎం సహా ఖమ్మంలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ వరదల సమయంలో వారితో పైసా ఉపయోగం లేదు. కేసీఆర్ సీఎంగా లేకపోవడంతో ఎంతో నష్టపోయామన్న భావనతో ప్రస్తుతం తెలంగాణ ప్రజలు ఉన్నారు. రాష్ట్రంలోని ప్రతి వర్గాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధిచెప్పాలి. ఏడాది కాలంగా కేసులు పెట్టి వేధిస్తున్నా.. విచారణల పేరిట పిలిచి జైల్లో పెడతామని బెదిరిస్తున్నా ప్రజా సమస్యలపై రేవంత్‌రెడ్డితో పోరాడాం. భవిష్యత్తులో కూడా కొట్లాడతాం. త్వరలోనే ఖమ్మంలో పర్యటిస్తా”అని కేటీఆర్ తెలిపారు.

# వెసెల్లా వుడ్స్ విల్లాస్‌లో చోరికి ప్రయత్నించిన దొంగల ముఠా





## సీసీ కెమెరాల్లో దొంగల కదలికలు రికార్డు

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

ఐటీ కారిడార్‌లో ఓ గేటెడ్ కమ్యూనిటీ విల్లాస్‌లోకి చొరబడ్డ నలుగురు దొంగలు విల్లాస్‌లో చోరి చేసేందుకు ప్రయత్నించారు. ఈ సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ లిమిట్స్‌లో చోటుచేసుకుంది. కొండాపూర్ వెసెల్లా వుడ్స్ గేటెడ్ కమ్యూనిటీలో 82 విల్లాస్ ఉన్నాయి. సోమవారం తెల్లవారుజామున 2.17 గంటల సమయంలో నలుగురు వ్యక్తులు గేటెడ్ కమ్యూనిటీలోకి ప్రవేశించారు. విల్లాస్ డోర్ బ్రేక్ చేసి దొంగతనం చేసేందుకు ప్రయత్నించారు. నడుస్తున్న శబ్దాలు వినిపించకుండా తమ చెప్పులు చేతుల్లో పట్టుకొని, ముఖానికి మాస్కులు ధరించి విల్లాల ముందు తిరిగారు. అయితే వీరి ప్రయత్నం విఫలం కావడంతో అక్కడి నుండి వెనక్కి వెళ్లిపోయారు. ఈ సంఘటన మొత్తం విల్లాస్ ముందు ఏర్పాటు చేసిన సిసి కెమెరాల్లో రికార్డు అయ్యింది. అయితే గేటెడ్ కమ్యూనిటీ... పైగా సెక్యూరిటీ సిబ్బంది ఉన్న కూడా దొంగలు విల్లాస్‌లోకి ప్రవేశించి దర్జాగా తిరగడంపై విల్లాస్ యజమానులు కమ్యూనిటీ మేనేజ్మెంట్‌పై అగ్రహం వ్యక్తం చేశారు. వేలకు వేలు మెయింటెనెన్స్ తీసుకుంటూ సరైన భద్రత కల్పించడంలో విల్లాస్ మేనేజ్‌మెంట్ విఫలమయ్యిందని ఆరోపించారు. వెసెల్లా వుడ్స్ విల్లాస్‌లో చోరియత్నంపై ఏలాంటి ఫిర్యాదు రాలేదని మియాపూర్ పోలీసులు తెలిపారు.



# ఐటి కారిడార్‌లో హెరాయిన్ విక్రయం

## ఇద్దరు అరెస్టు - 41 గ్రాముల హెరాయిన్ స్వాధీనం

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

ఫిబ్రవరి 11 : వెస్ట్ బెంగాల్‌లో తక్కువ ధరకు హెరాయిన్ తీసుకువచ్చి నగరంలోని ఐటి కారిడార్ లో విక్రయించేందుకు ప్రయత్నించిన ఇద్దరిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 41 గ్రాముల హెరాయిన్ ను స్వాధీనం చేసుకున్నారు. శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వెస్ట్ బెంగాల్ రాష్ట్రం మల్టా జిల్లాకు చెందిన ఎస్ కె.నసీముల్ (27) బ్రతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చి నానక్ రాంగూడలో నివాసం ఉంటూ స్థానికంగా కూలి పనులు చేస్తున్నాడు. నగరంలో మదక ద్రవ్యాలకు డిమాండ్ ఎక్కువగా ఉందంటూ తన సొంత రాష్ట్రంలో ఉండే స్నేహితుడు ఎస్ కె. అలియాల్(28)కు చెప్పాడు. దీంతో ఆలియాల్ వెస్ట్ బెంగాల్ లోని మాల్టా పరిధిలో 1500 రూపాయలకు గ్రాము చొప్పున హెరాయిన్ ను కొనుగోలు చేసి నగరానికి తీసుకువచ్చాడు. నగరానికి తీసుకువచ్చిన హెరాయిన్ ను నసీముల్ కు ఇచ్చి ఐటి కారిడార్ పరిధిలోని ఐటి ఉద్యోగులు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలకు గ్రాముకు 5వేల రూపాయల చొప్పున విక్రయించాలని పథకం వేశారు. కాగా విశ్వసనీయ సమాచారం అందుకున్న శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు ఐటి కారిడార్ లో హెరాయిన్ విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న నసీముల్, అలియాల్ లను సోమవారం అదుపులోకి తీసుకున్నారు. వీరిని తనిఖీ చేయగా, వీరి వద్ద నుంచి 41 గ్రాముల హెరాయిన్ లభించింది. దీంతో హెరాయిన్ ను స్వాధీనం చేసుకున్న శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# హత్య కేసులో నిందితుడిని పట్టుకునేందుకు వెళ్లిన పోలీసులపై దాడి

## నిందితుడికి జీవిత ఖైదు జైలు శిక్ష, రూ.15వేల ఫైన్

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

ఫిబ్రవరి 11 : హత్య కేసులో తప్పించుకు తిరుగుతున్న నిందితుడిని పట్టుకునేందుకు వెళ్లిన ఇద్దరు కానిస్టేబుళ్లపై కత్తితో దాడి చేసి గాయపర్చిన నిందితుడికి రంగారెడ్డి జిల్లా కోర్టు జీవిత కాలం జైలు శిక్ష, 15వేల ఫైన్ విధిస్తూ తీర్పు వెల్లడించారు. సైబరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..నార్సింగి పోలీస్ స్టేషన్ లిమిట్స్‌లో జరిగిన ఓ మర్డర్ కేసులో నిందితుడుగా ఉన్న కరణ్‌సింగ్ ఎల్లమ్మబండలోని సిక్కు బస్తీలో ఉన్నాడని సమాచారం రావడంతో 2023 జనవరి 5వ తేదిన మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో కరణ్‌సింగ్‌ను అదుపులోకి తీసుకునేందుకు కానిస్టేబుళ్లు రాజునాయక్, విజయ్‌లు వెళ్లారు. దీంతో కరణ్‌సింగ్ ఇద్దరు కానిస్టేబుళ్లపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో గాయపడ్డ ఇద్దరు కానిస్టేబుళ్లను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఫిర్యాదు మేరకు జగద్గిరిగుట్ట పోలీసులు హత్యాయత్నం కింద కేసు నమోదు చేశారు. అదే రోజు రాత్రి11.45 గంటలకు జగద్గిరిగుట్ట పోలీసులు కరణ్‌సింగ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో పోలీసులు చార్జ్‌షీట్ ఫైల్ చేయగా, నిందితుడు కరణ్‌సింగ్‌కు జీవిత కాలం జైలు శిక్ష, 15వేల ఫైన్ విధిస్తూ తీర్పు మంగళవారం రంగారెడ్డి జిల్లా తొమ్మిదవ అడిషనల్ జడ్జి హరిషా తీర్పు వెల్లడించారు.

# కొండాపూర్‌లో వ్యభిచార గృహంపై దాడి

## ముగ్గురు నిర్వాహకులు సహా ఐదుగురు అరెస్టు

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

ఫిబ్రవరి 11 : కొండాపూర్ లో గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్న వ్యభిచార గృహం మీద దాడి చేసిన గచ్చిబౌలి పోలీసులు ముగ్గురు నిర్వాహకులు సహా మొత్తం ఐదుగురిని అరెస్టు చేశారు. ఇద్దరు యువతులను రక్షించి రెస్క్యూ హోంకు తరలించారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలోని ఓ ఇంట్లో వ్యభిచార కేంద్రం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సభ్యులతో కలిసి మంగళవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సదరు గృహంలో ఉన్న ఇద్దరు మహిళలను రక్షించి రెస్క్యూ హోంకు తరలించడంతో పాటు ఇద్దరు విటులు అశోక్, రామోజాలను అదుపులోకి తీసుకున్నారు. వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్న ప్రధాన నిర్వాహకుడు విక్కీ పరారవ్వగా, సహ నిర్వాహకులు దేబాషిష్, వెంకీ, వెంకన్నబాబులను పోలీసులు అదువులోకి తీసుకున్నారు. మొత్తం 5గురు వ్యక్తులను అదువులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# కార్పొరేటర్‌గా నాలుగేళ్లు పూర్తి...





## గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ


## గ్రేటర్ హైదరాబాద్ లోనే ఆదర్శవంతంగా గచ్చిబౌలి డివిజన్ : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

ఫిబ్రవరి 11 : కార్పొరేటర్ గా నాలుగేళ్లు పూర్తి చేసుకున్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గా బాధ్యతలు స్వీకరించి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు మంగళవారం శుభాకాంక్షలు తెలియజేశారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి ఎన్టీఆర్ నగర్ కాలనీలో గల కార్పొరేటర్ కార్యాలయంలో గంగాధర్ రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగేళ్ల కాలంలో రాజకీయాలకు అతీతంగా పనిచేసి గచ్చిబౌలి డివిజన్ ను గ్రేటర్ హైదరాబాదులోనే ఆదర్శవంత డివిజన్ గా తీర్చిదిద్దామని అన్నారు. అందరిని కలుపుకొని పోతూ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారుల అండదండలతో గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధికి భారీ ఎత్తున నిధులు మంజూరు చేయించి.. అభివృద్ధి పనులను డివిజన్ ప్రజలకు చేరువ చేశామని అన్నారు. గత నాలుగేళ్లలో జీహెచ్ఎంసీ నుండి 107 కోట్లతో, హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ నుండి 44 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తి చేశామని, తాను గెలిచినప్పటి నుండి సిసి రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, చెరువుల సుందరీకరణ, అంతర్గత రోడ్లు, పార్కుల అభివృద్ధి, మోడరన్ డ్రైనేజ్ వ్యవస్థల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా గచ్చిబౌలి జంక్షన్ వద్ద కొత్త ఫ్లైఓవర్, రోడ్డు విస్తరణ, నానక్ రాంగూడ – ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కనెక్టివిటీ మెరుగుపరిచేందుకు లింకు రోడ్డు నిర్మాణం చేపట్టామని అన్నారు. స్మార్ట్ స్ట్రీట్ లైటింగ్, సిసి కెమెరాలు, రోడ్లపై సాంకేతిక ఆధారిత ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ అమలు చేశామని తెలిపారు. డివిజన్ పరిధిలోని నానక్ రాంగూడ, గౌలి దొడ్డి, గోపన్ పల్లి, గోపన్ పల్లి తాండా, ఎన్టీఆర్ నగర్, సాయి ఐశ్వర్య, సాయి వైభవ్, నల్లగండ్ల, టెలికం నగర్, మధురానగర్, ప్రశాంత్ హిల్స్, రాయదుర్గం, హుడా కాలనీ మొదలైన అన్ని ప్రాంతాల్లో డ్రైనేజ్, రోడ్లు, పార్కుల అభివృద్ధి, మంచినీటి పైప్ లైన్ పనులు చేపట్టామన్నారు. డివిజన్ పరిధిలోని చెరువులను అభివృద్ధి చేసి సుందరీకరించామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక సౌకర్యాలను అందిపుచ్చుకొని రానున్న రోజుల్లో డివిజన్ ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్లాట్లను కాజేసేందుకు ప్లాన్ చేస్తున్నారు..






**న్యాయం చేయండి..**

**ఆనంద్ నగర్ కాలనీ వాసుల ఆవేదన**

**కోర్టు ఆర్డర్లున్నా.. పోలీసులు పట్టించుకుంట లేరు**

**కోర్టు రద్దు చేసిన డాక్యుమెంట్లకు సర్వే ఎలా చేస్తారు**

**ఈ కబురు, పటాన్‌చెరు :**

ఫిబ్రవరి 11 : కష్టపడి కొనుక్కున్న ప్లాట్లను తప్పుడు పత్రాలతో కాజేసేందుకు కొంతమంది వ్యాపారులు కుట్రలు చేస్తున్నారని కొల్లూర్ ఆనంద్ నగర్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న డాక్యుమెంట్లను కోర్టు రద్దు చేసినా కూడా తమ ప్లాట్లలోకి వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని మంగళ వారం రామచంద్రాపురం తహసీల్దార్ ను కలిసి న్యా యం చేయాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆనంద్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు వెలిమెల ప్రమోద్ మాట్లాడుతూ 1986 లో వేసిన లే అవుట్‌లో దాదాపు 300 మంది నిజాయితీగా ప్లాట్లను కొనుగోలు చేశారని తెలిపారు. రైతుల దగ్గర జీపీఏ చేసుకున్న వ్యక్తులు సక్రమ పద్ధతిలో నిబం ధనలకు అనుగుణంగానే లే అవుట్ చేశారని, 40 ఏళ్ల క్రితమే తాము ఆ ప్లాట్లను కొన్నామని అన్నా రు. కానీ తమ ప్లాట్లకు సంబంధించిన స్థలాన్ని 2005 లో తిరిగి రైతుల వద్ద నుండి ఓ బడా వ్యాపారి ఎకరాల చొప్పున కొనుగోలు చేసి అక్ర మాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశా రు. కొల్లూర్ పరిధిలోని భూములకు రెక్కలు రావడ ంతో పేదల ప్లాట్లలోకి వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని, అక్రమ పద్ధతితో రైతుల వద్ద తీసుకున్న భూముల డాక్యుమెంట్లను హైకోర్టు 2012 లోనే రద్దు చేసిం దని వివరించారు. సదరు వ్యాపారి కోర్టును సైతం తప్పుదోవ పట్టించి తాజాగా సర్వేకు అప్లై చేసుకున్నా డని, రద్దయిన డ్యాక్యుమెంట్లకు అధికారులు సర్వే చేయకూడదని కోరారు. కొల్లూర్ పోలీసులు సైతం వ్యాపారికి సపోర్ట్ చేస్తున్నారని, తమ ప్లాట్లలోకి వెళ్ల కుండా పోలీసులు అడ్డుకుంటున్నారని ఆరోపించా రు. ఈ విషయంలో కోర్టు స్టే ఆర్డర్ కూడా అమలు లో ఉందని... అయినా పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు.



# గచ్చిబౌలి ఐటి కారిడార్‌లో పర్యటించిన గ్రేటర్‌కమీషనర్ ఇలంబర్తి

## త్రిపుల్ ఐటీ జంక్షన్ ఫ్లైఓవర్ నిర్మాణంపై అధికారులతో సమీక్ష

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

ఫిబ్రవరి 11 : గచ్చిబౌలి ఐటీ కారిడార్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం బల్దియా కమీషనర్ ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమీష నర్ సర్ఫరాజ్ అహ్మద్ లు పర్యటించారు. శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ పరిధిలోని గచ్చిబౌలి ఐటీ కారిడార్ లో కొనసాగుతున్న రహదారుల విస్తరణ, సుందరీకరణ పనులను వివిధ విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. ఐటి కారిడార్ పరిధిలోని త్రిపుల్ ఐటీ జంక్షన్, గచ్చిబౌలి జంక్షన్, రాడిసన్ జంక్షన్ల వద్ద చేపడుతున్న రహదారుల విస్తరణతో పాటు సుందరీకరణ పనులను పరిశీలించారు. హెచ్ సిటీ పథకంలో భాగంగా గచ్చిబౌలి త్రిపుల్ ఐటీ జంక్షన్ వద్ద నూతనంగా చేపట్టనున్న ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను ప్రాజెక్టు విభాగం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి ఐటి కారిడార్ పరిధిలోని జంక్షన్ల అభివృద్ధి కోసం చేపడుతున్న పనుల వివరాలను గ్రేటర్ కమీషనర్ కు వివరించారు. అనంతరం గ్రేటర్ కమీషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ ఐటి కారిడార్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉన్న జంక్షన్ల సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా జంక్షన్లను అభివృద్ధి చేయాలని, ట్రాఫిక్ రద్దీ లేకుండా వాహనాలు సులువుగా ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రిపుల్ ఐటి జంక్షన్ లో హెచ్ సిటీ పథకంలో భాగం గా నూతనంగా చేపట్టనున్న ఫ్లైఓవర్ నిర్మాణం, అండర్ పాస్ నిర్మాణం కోసం ఆస్థుల సేకరణ, ట్రాఫిక్ మళ్లింపు తదిత ర అంశాలపై ప్రాజెక్టు విభాగం అధికారు లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ ఐటి సంస్థలు ఉన్న గచ్చిబౌలి ఐటి కారిడార్ లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా జంక్షన్ల విస్తరణ, సుందరీకరణ చేపట్టాలని, వాహన దారులకు భవిష్యత్తులో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిపి జోయల్ డేవిస్, ప్రాజెక్టు సీఈ భాస్కర్ రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి తో పాటు పలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఉద్యోగాలు పోతాయనడం సరికాదు

## ఏఐ సమ్మిట్‌లో మోదీ

భారత ప్రధాని 'నరేంద్ర మోదీ' పారిస్‌లో నిర్వహించిన ప్రపంచ ఏఐ శిఖరాగ్ర సమావేశంలో ప్రసంగించారు. ప్రజల జీవితాల్లో కృత్రిమ మేధస్సు ఎలా కీలక పాత్ర పోషిస్తుందనే దాని గురించి వివరించారు. ఏఐ ప్రయోజనాలను మాత్రమే కాకుండా.. నష్టాలను కూడా కలిగిస్తుందని, జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

ఏఐ జీవితాల్లో ఎన్నో మార్పులు తీసుకువచ్చింది. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం వంటి అనేక రంగాల్లో ఏఐ పాత్ర కీలకం. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల కోసం.. ప్రయాణాన్ని సులభంగా, వేగవంతం చేయడానికి ఏఐ సహాయపడుతుందని మోదీ అన్నారు. ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయనడం సరైంది కాదు.

సాంకేతిక అనేది నైపుణ్యం పెంచుకునేవారికి ఓ మంచి అవకాశం. కాలానుగుణంగా ఉద్యోగాల స్వభావం మారుతుంది. కొత్త రకాల ఉద్యోగాలు పుట్టుకొస్తాయని మోదీ అన్నారు. డిజిటల్ మార్కెట్, వాణిజ్యం దిశగా భారత్ ముందుకు దూసుకెళ్తోంది. పాలించడం అంటే ప్రత్యర్థులను ఎదుర్కోవడం, ప్రమాదాలు రాకుండా చూసుకోవడం మాత్రమే కాదు.. కొత్త ఆవిష్కరణలకు అవకాశం కల్పించడం కూడా. అప్పుడే దేశం ఇంకా అభివృద్ధి చెందుతుంది.

ఏఐ యాక్షన్ సమ్మిట్ కు అధ్యక్షత వహించిన ప్రధాని మోదీ.. ఏఐకి భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని గణాంకాలతో సహా వివరించారు. అలాగే "మంచి కోసం ఏఐ.. అందరికీ ఏఐ" ఇదే భారత్ నినాదమని ఆయన ప్రకటించారు. సైబర్ సెక్యూరిటీ, తప్పుడు సమాచారం, డీప్‌ఫేక్‌లకు సంబంధించిన ఆందోళనలను పరిష్కరించుకోవాలి. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలి. అవసరమైన అప్లికేషన్‌లను సృష్టించాలని అన్నారు.

టెక్ పరిశ్రమలో భారతదేశం సాధించిన విజయాలను కూడా ప్రధాని మోదీ.. ఈ వేదికపై హైలైట్ చేశారు. చాలా తక్కువ ఖర్చుతో 1.4 బిలియన్లకు పైగా ప్రజలకు డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను విజయవంతంగా నిర్మించామని అన్నారు. మేము మా డేటా సాధికారత, రక్షణ నిర్మాణం ద్వారా డేటా శక్తిని అన్‌లాక్ చేసాము. డిజిటల్ వాణిజ్యాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా.. అందరికీ అందుబాటులోకి తెచ్చామని ఆయన అన్నారు. మనం మానవాళి గమనాన్ని రూపొందించే %ూ×% యుగం ప్రారంభంలో ఉన్నామని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు.




# హనీవెల్, ఏఎం గ్రీన్ మధ్య ఒప్పందం

ఇథనాల్ నుంచి స్థిరమైన విమానయాన ఇంధనం , వివిధ కార్బన్ డయాక్సైడ్ ఉద్గార వనరుల నుంచి గ్రీన్ మిథనాల్ %డ% గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడంలో సాంకేతిక - ఆర్థిక సాధ్యాసాధ్యాలను అంచనా వేయడానికి హనీవెల్.. ఏఎం గ్రీన్ 'ఇండియా ఎనర్జీ వీక్ 2025' సందర్భంగా ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేశాయి. భారతదేశంలో ఇంధన భద్రతను పెంచడానికి మాత్రమే కాకుండా.. అవకాశాలను గుర్తించడానికి ఇరు కంపెనీలు కలిసి పనిచేస్తాయి. ఇందులో భాగంగానే ముడిచమురు దిగుమతులను తగ్గించడం, తక్కువ ఉద్గారాలను ఉత్పత్తిచేసే ఇంధనాన్ని ఉత్పత్తి చేయడం, షిప్పింగ్ కంపెనీలకు సహాయం చేయడానికి, గ్రీన్ మిథనాల్ ఎగుమతులు వంటివి ఉన్నాయి. విమానయాన, షిప్పింగ్ రంగాలను డీకార్బనైజ్ చేయడానికి సమర్థవంతమైన మార్గాలను అన్వేషించే ఏఎం గ్రీన్ సహకారం ఉపయోగపడుతుంది. అంతే కాకుండా.. ప్రత్యామ్నాయ ఇంధన ఉత్పత్తిలో భారతదేశాన్ని ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టడానికి సహాయపడుతుందని హనీవెల్ ఇండియా అధ్యక్షుడు ఆశిష్ మోదీ అన్నారు.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



మంగళవారం కూడా నష్టాల్లో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ ముగిసే సమయానికి భారీ నష్టాల్లోనే ముగిశాయి. సెన్సెక్స్ ఏకంగా 1031.25 పాయింట్లు లేదా 1.31 పాయింట్ల నష్టంతో 76,296.55 వద్ద, నిఫ్టీ 309.80 పాయింట్లు లేదా 1.32 శాతం నష్టంతో.. 23,071.80 వద్ద నిలిచాయి. ఈ వారంలో రెండూ రోజు కూడా స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూశాను. అదానీ ఎంటర్‌ప్రైజెస్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, ట్రెంట్, భారతి ఎయిర్‌టెల్, హిందాల్కో ఇండస్ట్రీస్ వంటి కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో నిలిచాయి. ఐషర్ మోటార్స్, అపోలో హాస్పిటల్, శ్రీరామ్ ఫైనాన్స్, కోల్ ఇండియా, భారత్ ఎలక్ట్రానిక్స్ వంటి కంపెనీలు నష్టాల జాబితాలో చేరాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన, ఉక్కు దిగుమతులపై కొత్త సుంకాలకు సంబంధించి ఇన్వెస్టర్లలో ఆందోళనలు మొదలయ్యాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీంతో స్టీల్ కంపెనీల షేర్లు గణనీయంగా తగ్గాయి.

భారతదేశంలో బంగారంకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఈ కారణంగానే ధరలు రోజురోజుకి ఆకాశాన్నంటుతున్నాయి. ఇంతకీ గోల్డ్ రేటు ఎలా పెరుగుతుంది? ధరలను ఎవరు నిర్ధారిస్తారు? అనే విషయాలు ఈ కథనంలో చూసేద్దాం.

బంగారం స్వచ్ఛతను బట్టి మూడు రకాలుగా వర్గీకరిస్తుంటారు. అవి 18 క్యారెట్, 22 క్యారెట్, 24 క్యారెట్. నేడు (ఫిబ్రవరి 11) 22 క్యారెట్స్ 10 గ్రా ధర రూ. 80100, 24 క్యారెట్ తులం ధర రూ. 87380 వద్ద ఉంది. 18 క్యారెట్స్ 10 గ్రా గోల్డ్ రేటు రూ. 65540 వద్ద ఉంది. భారత్‌లో 'ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్' గోల్డ్ రేటును నిర్ధారించే ప్రధాన సంస్థ. ఇందులో దేశంలోని అతిపెద్ద గోల్డ్ డీలర్స్ ఉంటారు. నిత్యం బంగారం ధరలను నిర్ణయించడానికి ఐబీజేఏ.. వీరితో కలిసి పనిచేస్తుంది. రేటును డీలర్ల కొనుగోలు, దిగుమతి పన్నులు, కరెన్సీ

# గోల్డ్ రేటు ఎందుకు పెరుగుతోంది ?

హెచ్చు తగ్గులు, స్థానిక పన్నులు వంటి వాటిని బేరీజు వేసుకుని నిర్ణయించడం జరుగుతుంది. భారతదేశంలో బంగారం ధరలు పెరగడానికి ప్రధాన కారణం.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొత్త టారిఫ్ ప్లాన్స్. కొత్త టారిఫ్ ప్లాన్స్ వల్ల పెట్టుబడిదారుల్లో కొంత భయం మొదలైంది. దీంతో చాలామంది బంగారం మీద ఇన్వెస్ట్ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు.

మన దేశంలో కూడా పెట్టుబడిదారులు రియల్ ఎస్టేట్, స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ వంటి వాటిలో మాత్రమే కాకుండా.. బంగారం మీద కూడా ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఎక్కడైనా కొంత నష్టాలు రావొచ్చు.. కానీ బంగారం మాత్రం ఎప్పుడూ పెరుగుతూ ఉంటుందనే కారణంగానే ఇన్వెస్టర్లు ఇటువైపు తిరుగుతున్నారు. ఇది కూడా బంగారం ధర పెరగడానికి కారణం అవుతోంది.






# బాలెనో ధరల పెంపు

పెరుగుతున్న నిర్వహణ ఖర్చులు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల మధ్య మారుతీ సుజుకి తన కార్లపై ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. కంపెనీ పాపులర్ మోడల్ అయిన బాలెనో ధరను పెంచుతున్నట్లు మారుతీ సుజుకి నిర్ణయం తీసుకుంది. వేరియంట్‌ను అనుసరించి రూ.9,000 ధరలో పెరుగుదల ఉంటుందని స్పష్టం చేసింది. సవరించిన ధరలతో బాలెనో రూ.6.70 లక్షల నుంచి ప్రారంభమై రూ.9.92 లక్షల (ఎక్స్-షోరూమ్) వరకు ఉంటుంది. బాలెనో సిగ్మా, డెల్టా, జీటా, ఆల్ఫా అనే నాలుగు వేరియంట్లలో లభిస్తుంది. వీటిలో పెట్రోల్, సీఎన్‌జీ మోడళ్లు కూడా ఉన్నాయి. ఈ కారు 88 హెచ్‌పీ శక్తిని విడుదల చేస్తుందని కంపెనీ తెలిపింది. 113 ఎన్ఎమ్ గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్మిషన్ (ఎంటీ) లేదా 5-స్పీడ్ ఆటోమేటెడ్ మాన్యువల్ ట్రాన్స్మిషన్ (ఏఎంటీ)తో వస్తుంది. ఎంటీ కలిగిన పెట్రోల్ వేరియంట్లు లీటరుకు 22.35 కిలోమీటర్లు, ఏఎంటీతో ఉన్న కార్లు 22.94 కిలోమీటర్ల మైలేజీని అందిస్తాయని కంపెనీ పేర్కొంది. ఆధారిత వర్షన్ కిలోకు 30.61 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుందని చెప్పింది. ధరల పెరుగుదల డెల్టా ఏజీఎస్, జీటా ఏజీఎస్, ఆల్ఫా ఏజీఎస్ వేరియంట్లపై ఎక్కువగా ప్రభావం చూపుతుందని మోటార్ నిపుణులు అంటున్నారు.



# ప్రేమికుల దినోత్సవం స్పెషల్..
# సూర్య హిట్ సినిమా



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ద్విపాత్రాభినయంలో వచ్చిన చిత్రం 'సూర్య సన్నాఫ్ కృష్ణన్' సిమ్రాన్, సమీరా రెడ్డి, రమ్య ప్రధాన పాత్రల్లో నటించారు. గౌతమ్ వాసుదేవ్ మీనన్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రం తమిళంలో వారనమ్ అయిరమ్ పేరుతో విడుదలైంది. ఈ చిత్రాన్ని తెలుగులో సూర్య సన్నాఫ్ కృష్ణన్ గా డబ్ చేసి రిలీజ్ చేశారు. 2008 నవంబర్ 14న విడుదలైన ఈ చిత్రం తమిళం కంటే తెలుగులోనే పెద్ద విజయం సాధించింది. ఆ మధ్య రీ రిలీజ్ చేస్తే అప్పుడూ అద్భుతమైన విజయం అందుకుందీ సినిమా. తాజాగా ఈ ప్రేమికుల రోజు సందర్భంగా మరో సారి తెలుగులో విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా సి.ఎల్.ఎన్ మీడియా ప్రొడక్షన్ హౌస్ వారు మాట్లాడుతూ.. 'సూర్య సన్నాఫ్ కృష్ణన్ ప్రేమికుల రోజు సందర్భంగా మళ్లీ విడుదలవుతోంది. ఈ మూవీలో సూర్య అద్భుతమైన నటనతో మెప్పించారు. గౌతమ్ మీనన్ ప్రేమ నేపథ్యంలో ఓ కళాఖండాన్ని సృష్టించారు. హరీస్ జయరాజ్ మ్యూజిక్ ఇప్పటికీ అన్ని వేదికలపైనా పాటలు లేకుండా కనిపించదు. అంతటి ప్రజాదరణ పొందిన పాటలున్న చిత్రం ఇది. పివీఆర్ థియేటర్స్ వాళ్లు ఒక కంటెస్ట్ లవర్స్ డే వీక్ అనే ప్రోగ్రామ్ చేశారు. ఈనెల 14న రెండు తెలుగు రాష్ట్రాల్లోని థియేటర్స్‌లో విడుదల కాబోతోంది. ఈ రెండు రాష్ట్రాలతో పాటు తెలుగు వర్షన్ కర్ణాటక, ఓవర్సీస్ మొత్తం మేమే విడుదల చేస్తున్నాం. ఇలాంటి చిత్రాన్ని విడుదల చేయడం మా సంస్థకు గర్వకారణం "అని అన్నారు.


# దయచేసి నా మాటలను వక్రీకరించొద్దు

టాలీవుడ్ నటి అనసూయ ఇటీవలే పుష్ప-2 సినిమాతో ప్రేక్షకులను అలరించారు. ఈ చిత్రంలో తనదైన పాత్రలో అభిమానులను మెప్పించారు. పుష్ప పార్ట్-1లో దాక్షాయణిగా అలరించిన అనసూయ.. పార్ట్-2లోనూ మరోసారి సినీ ప్రియులను ఆకట్టుకుంది. ప్రస్తుతం అరి మూవీ తో అభిమానులను పలకరించనుంది. పేపర్ బాయ్ ఫేం జయ శంకర్ తెరకెక్కించిన ఈ మైథలాజికల్ థ్రిల్లర్‌లో సాయికుమార్, అనసూయ భరద్వాజ్, శుభలేఖ సుధాకర్, ఆమని, వైవా కీలక పాత్రల్లో నటించారు. గతేడాదిలోనే ఈ చిత్రం రిలీజ్ కావాల్సింది కానీ కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది.అయితే తాజాగా అనసూయ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక్కడ నేను కేవలం నా అనుభవాన్ని మాత్రమే పంచుకున్నట్లు తెలిపింది. అవగాహన కల్పించడం కోసమే నా కెరీర్‌లో ఎదురైన సంఘటనల గురించి మాత్రమే మాట్లాడనని పేర్కొంది. నా మాటలను ఎవరూ వక్రీకరించవద్దని ప్రేక్షకులను, మీడియాను హృదయపూర్వకంగా అభ్యర్థిస్తున్నట్లు ట్వీట్‌లో రాసుకొచ్చింది. ఇలాంటివీ నన్ను క్యారెక్టర్‌ను డిసైడ్ చేయలేవ్.. నిజమే ఎప్పటికీ నిలుస్తుంది. నన్ను అర్థం చేసుకున్న వారికి ప్రేమను పంచుతూనే ఉంటా అని పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట చర్చనీయాంశంగా మారింది.

# మరో ఓటీటీకి శివరాజ్ కుమార్ యాక్షన్ థ్రిల్లర్.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?

శాండల్‌వుడ్ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ భైరాతి రణగల్. గతేడాది థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. 2024లో శివరాజ్ కుమార్ నటించిన చివరి చిత్రం ఇదే కావడం విశేషం. అయితే ఇప్పటికే ఈ మూవీ ఓటీటీ ప్రియులకు అందుబాటులో ఉంది. అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. నర్తన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రాహుల్‌బోస్, రుక్మిణి వసంత్, దేవరాజ్ కీలక పాత్రలు పోషించారు.

అయితే తాజాగా భైరాతి రణగల్ మరో ఓటీటీకి రానుంది. ప్రముఖ తెలుగు ఓటీటీ ఆహాలో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని ఆహా సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఈ నెల 13 నుంచి ఆహాలో స్ట్రీమింగ్ కానున్నట్లు పోస్టర్‌ను విడుదల చేసింది.




**చికిత్స కోసం అమెరికాకు..**

ఈ మూవీ తర్వాతే శివరాజ్ కుమార్ అమెరికాకు వెళ్లి క్యాన్సర్ చికిత్స తీసుకున్నారు. క్యాన్సర్ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఆ తర్వాత యూఎస్ నుంచే అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఓ వీడియోను విడుదల చేశారు. మీ అందరి ప్రేమతో త్వరగా కోలుకుని మీ ముందుకు వస్తానని శివరాజ్ కుమార్ అన్నారు. ఇటీవలే అమెరికా నుంచి బెంగళూరు చేరుకున్న ఆయనను పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు కలిసి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.

# ఇక్కడ ఏదీ ఫిక్స్‌డ్ కాదు..

ఇటీవల టాలీవుడ్ హీరోయిన్ సమంత పేరు ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. నాగచైతన్య- శోభిత పెళ్లి తర్వాత సామ్ పేరు ఏదో ఒక సందర్భంలో బయటికి వినిపిస్తోంది. ఇటీవల బాలీవుడ్ డైరెక్టర్‌తో డేటింగ్‌లో ఉందంటూ మరోసారి రూమర్స్ వైరలైన సంగతి తెలిసిందే. ఇలాంటి సమయంలోనే సమంత చేసిన తాజా పోస్ట్ మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఇటీవల నాగచైతన్య సైతం తన పెళ్లి, విడాకుల గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దీంతో సమంత చేసిన క్రిప్టిక్ పోస్ట్‌పై నెట్టింట చర్చ మొదలైంది. ఇంతకీ అదేంటో తెలుసుకుందాం పదండి.

సమంతా తన పోస్ట్‌లో ఆధ్యాత్మిక గురువు సద్గురు చెప్పిన కోటేషన్‌ను షేర్ చేసింది. అందులో.. 'ఒక మనిషిగా ఈ ప్రపంచంలో మీరు శాశ్వతం కాదు. ఇది ఎప్పటికప్పుడు మారుతూ నిరంతరం కొనసాగే ప్రక్రియ. ఇక్కడ ఏదీ స్థిరంగా ఉండదు. ఈ ప్రపంచంలో మీరు ఎలా ఉండాలనుకుంటున్నారో అలా ఉండవచ్చు.' అని ఆ కోట్‌లో రాసి ఉంది. ఈ పోస్ట్‌ను తన ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకుంది ఈ ముద్దుగుమ్మ.

**విడాకులపై స్పందించిన నాగచైతన్య..**

టాలీవుడ్ హీరో నాగచైతన్య తన మాజీ భాగస్వామి సమంత గురించి మొదటిసారి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. వారు వివాహబంధం నుంచి విడిపోయిన తర్వాత పలుమార్లు సమంత రియాక్ట్ అయిన విషయం తెలిసిందే. కానీ, నాగచైతన్య ఇప్పటి వరకు విడాకుల గురించి ఎక్కడా మాట్లాడలేదు. విడాకులు తీసుకున్న నాలుగేళ్ల తర్వాత ఆయన రియాక్ట్ అయ్యారు. సమంతతో విడిపోయిన తర్వాత చాలా నెగటివ్ కామెంట్లు వచ్చాయని ఆయన అన్నారు. తను, నేను ఇద్దరం ఆలోచించే విడిపోవాలని నిర్ణయం తీసుకున్నామని గుర్తుచేశారు. అయినప్పటికీ చాలామంది నెగటివ్ కామెంట్లు ఇప్పుడు కూడా చేస్తూ ఉన్నారని ఆయన అన్నారు.

**నా లైఫ్‌లో రియల్ హీరో ఆమెనే..**

నటి శోభితాతో పెళ్లి విషయం గురించి ప్రకటించిన తర్వాత కూడా నెగటివ్‌గానే కామెంట్లు చేశారని చైతన్య అన్నారు. 'ఆమె నా జీవితంలోకి చాలా ఆర్గానిక్‌గానే ప్రవేశించింది. మా ఇద్దరి మధ్య మొదట ఇన్‌స్టాగ్రామ్ ద్వారానే పరిచయం అయింది. అక్కడి నుంచి మా ప్రయాణం మొదలైంది. కానీ, తన గురించి బ్యాడ్‌గా మాట్లాడటం చాలా తప్పు. నా పర్సనల్ లైఫ్ గురించి ఆమె చాలా మెచ్యూర్‌గా ఆలోచిస్తుంది. నా జీవితంలో నిజమైన హీరో శోభితానే..' అంటూ పేర్కొన్నారు.



# ఒంటరివాడను నేను!

ఒకరు కాదు... ఇద్దరు అమ్మాయిలు ప్రేమిస్తారు అతన్ని. కానీ, 'ఒంటరివాడను నేను... ఎవ్వరివాడను కాను...' అనే పాట వింటుంటాడు. పైగా 35 ఏళ్ల వయసులో ఉన్న ఒక వ్యక్తి పెళ్లి కాకుండా మిగిలిపోవడానికి కారకుడు కూడా అవుతాడు. ఈ ఒంటరివాడు ఆ తర్వాత



ఒక ఇంటివాడు అవుతాడా? పెళ్లి కాని 35 ఏళ్ల బ్రహ్మచారి కథ ఏంటి? అనేది తెలుసుకోవాలంటే 'హ్యాష్‌ట్యాగ్ సింగిల్' చిత్రం చూడాలి. ఒంటరివాడుగా హీరో శ్రీవిష్ణు, 35 ఏళ్ల యువకుడిగా 'వెన్నెల కిశోర్' నటిస్తున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో కార్తీక్ రాజు దర్శకత్వంలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. సోమవారం ఈ చిత్రం టైటిల్ ప్రకటించి, శ్రీవిష్ణు లుక్, గ్లింప్స్ విడుదల చేశారు. కేతికా శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విశాల్ చంద్రశేఖర్, కెమేరా: ఆర్ వేల్‌రాజ్.



# జైలుకు వెళ్లే అవకాశం... జాగ్రత్తగా ఉండండి

"పైరసీ చేయడం పెద్ద క్రైమ్. ప్రస్తుతం సైబర్ సెల్స్ బాగా పని చేస్తున్నాయి. మిమ్మల్ని (పైరసీదారులను) పట్టుకోవడం తేలిక. వాట్సప్, టెలిగ్రామ్ గ్రూప్ అడ్మిన్‌లకు ఇదే నా హెచ్చరిక... జాగ్రత్తగా ఉండండి. మీరు జైలుకు వెళ్లే అవకాశం ఉంది" అని నిర్మాత అల్లు అరవింద్ హెచ్చరించారు. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందు మొండేటి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'తండేల్'. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 7న రిలీజ్ అయింది. కాగా, 'తండేల్' సినిమాను పైరసీ చేసి, ఆన్‌లైన్లో పెట్టారు. ఈ విషయంపై సోమవారం ప్రెస్‌మీట్‌లో అల్లు అరవింద్ మాట్లాడుతూ "నిర్మాతలు, ఫిల్మ్ ఛాంబర్, ఓటీటీ చర్యల వల్ల కొన్నేళ్లుగా సినిమా పైరసీ ఆగింది. కానీ రెండు నెలల నుంచి మళ్లీ పెరిగింది. మొన్న 'దిల్' రాజుగారి సినిమాను ఇలానే ఆన్‌లైన్లో విడుదల చేశారు. పైరసీ నియంత్రణకు ఫిల్మ్ ఛాంబర్‌లోని సెల్ రాత్రీ పగలూ పని చేస్తోంది. కానీ కొందరు వాట్సప్ గ్రూపుల్లో లింకులను ఫార్వార్డ్ చేస్తున్నారు. ఇలా చేస్తున్న వాట్సప్, టెలిగ్రామ్ గ్రూప్‌ల అడ్మిన్‌లను గుర్తించి, సైబర్ క్రైమ్ దృష్టికి తీసుకెళ్లాం. వారిని అరెస్ట్ చేయిస్తాం. ఏపీఎస్‌ఆర్‌టీసీ బస్సులో సినిమా పైరసీ ప్రింట్‌ను ప్రదర్శించడం డ్రైవర్ అమాయకత్వం. సినిమా సక్సెస్‌ను మేం ఆస్వాదించే క్రమంలో ఈ పైరసీ సమస్య మాకు ప్రతిబంధకం" అన్నారు. "క్రిమినల్ కేసులు నమోదు అయితే వెనక్కి తీసుకోలేము. పైరసీ చేసినవాళ్లకి, దాన్ని డౌన్‌లోడ్ చేసుకున్న వాళ్లకీ కేసులు వర్తిస్తాయి. 'తండేల్' సినిమా పైరసీ కాపీ ఓవర్సీస్ నుంచే వచ్చింది. ఇది తమిళ ప్రింట్ నుంచి వచ్చింది. దానికి తెలుగు ఆడియో కలిపారు. పైరసీ కాపీని ప్రదర్శించవద్దని కేబుల్ ఆపరేటర్స్‌ని కూడా హెచ్చరిస్తున్నాం" అని బన్నీ వాసు అన్నారు.

# తెలంగాణ టీటీ జట్టుకు కాంస్యం

జాతీయ క్రీడల్లో తెలంగాణ ఖాతాలో పదో పతకం చేరింది. సోమవారం జరిగిన టేబుల్ టెన్నిస్ (టీటీ) టీమ్ ఈవెంట్‌లో తెలంగాణ పురుషుల జట్టుకు కాంస్య పతకం లభించింది. సూరావజ్జుల స్నేహిత్, అలీ మొహమ్మద్, మొహమ్మద్ అలీ, స్వర్ణేందు చౌధురీ, సంతోష్ రమేశ్ కుమార్‌లతో కూడిన తెలంగాణ జట్టు సెమీఫైనల్లో ఓడిపోయింది. మహారాష్ట్రతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో తెలంగాణ 0-3తో పరాజయం పాలైంది. తొలి మ్యాచ్‌లో స్నేహిత్ 6-11, 7-11, 9-11తో జశ్ మోదీ చేతిలో... రెండో మ్యాచ్‌లో మొహమ్మద్ అలీ 9-11, 9-11, 6-11తో రీగన్ చేతిలో... మూడో మ్యాచ్‌లో స్వర్ణేందు చౌధురీ 12-10, 1-11, 9-11, 3-11తో చిన్మయ సోమయ్య చేతిలో ఓడిపోయారు. మరో సెమీఫైనల్లో తమిళనాడు 2-3తో పశ్చిమ బెంగాల్ చేతిలో పరాజయం చూవిచూసి కాంస్యంతో సరిపెట్టుకుంది. ఫైనల్లో పశ్చిమ బెంగాల్ 3-0తో మహారాష్ట్రపై నెగ్గి పసిడి పతకం సొంతం చేసుకుంది. మహిళల విభాగంలోనూ పశ్చిమ బెంగాల్ జట్టుకే స్వర్ణ పతకం లభించింది. సుతీర్థ ముఖర్జీ, ఐహిక ముఖర్జీ, పొయ్‌మంతీ బైస్యా, మౌమా దాస్, మౌహిత దత్తాలతో కూడిన పశ్చిమ బెంగాల్ ఫైనల్లో 3-0తో మహారాష్ట్రపై గెలిచింది. సోమవారం క్రీడలు ముగిశాక తెలంగాణ 10 పతకాలతో (1 స్వర్ణం, 2 రజతాలు, 7 కాంస్యాలు) 29వ స్థానంలో ఉంది.




# వరుణ్ చక్రవర్తికి భంగపాటు..

**టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి నిరాశే మిగిలింది. ప్రతిష్టాత్మక 'ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డుకు తొలిసారిగా నామినేట్ అయిన అతడికి భంగపాటు తప్పలేదు. వరుణ్ మాదిరే ఇటీవల అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న వెస్టిండీస్ స్పిన్నర్ జొమెల్ వారికన్‌అవార్డును ఎగురేసుకుపోయాడు.**

వరుణ్ చక్రవర్తి, పాకిస్తాన్ స్పిన్నర్ నొమన్ అలీలను వెనక్కినెట్టి జనవరి నెలకు గానూ వారికన్ 'ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డును గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ.. "ఈ అవార్డు గెలవడం నాకు దక్కిన గొప్ప గౌరవం. ఈ ఏడాది టెస్టుల్లో తొలి ఐదు వికెట్ల ప్రదర్శన నమోదు చేయడమే నా లక్ష్యంగా ఉండేది. అయితే, ఇంత గొప్పగా దానిని సాధిస్తానని అనుకోలేదు.

నా క్రికెట్ ప్రయాణంలో ఇదొక చిన్న మైలురాయి. ఇలాంటివి మరెన్నో సాధించాలని కోరుకుంటున్నా. పాకిస్తాన్‌తో సిరీస్‌లో తప్పక రాణిస్తానని మా కెప్టెన్‌కు మాటిచ్చాను. మా నాన్న కళ్లెదుటే నా నుంచి ఇలాంటి గొప్ప ప్రదర్శన రావడం చాలా చాలా సంతోషంగా ఉంది" అని వారికన్ హర్షం వ్యక్తం చేశాడు.

పాకిస్తాన్‌తో టెస్టు సిరీస్‌లో

కాగా ఇటీవల పాకిస్తాన్‌తో టెస్టు సిరీస్‌లో వెస్టిండీస్ లెఫ్టార్మ్ స్పిన్నర్ జొమెల్ వారికన్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న విషయం తెలిసిందే. పాక్ గడ్డపై రెండు టెస్టుల్లో కలిపి మొత్తంగా పందొమ్మిది వికెట్లు తీశాడు. ముల్తాన్ వేదికగా తొలి టెస్టు పాక్ తొలి ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు తీసిన ఈ 32 ఏళ్ల స్పిన్నర్.. రెండో ఇన్నింగ్స్‌లో ఏకంగా ఏడు వికెట్లు కూల్చాడు.

అయితే, ఈ మ్యాచ్‌లో విండీస్ బ్యాటర్ల వైఫల్యం కారణంగా పాకిస్తాన్ చేతిలో 127 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఇక ముల్తాన్‌లోనే జరిగిన రెండో టెస్టులో వారికన్ వరుసగా నాలుగు, ఐదు వికెట్లతో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ పాకిస్తాన్‌ను 120 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఈ క్రమంలో 2ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డుతో పాటు 'ప్లేయర్ ఆఫ్ సిరీస్' అవార్డునూ వారికన్ సొంతం చేసుకున్నాడు.



వరుణ్ మాయాజాలం

మరోవైపు.. ఇంగ్లండ్‌తో సొంతగడ్డపై టీ20 సిరీస్‌లో వరుణ్ చక్రవర్తి ఆకాశమే హద్దుగా చెలరేగిన విషయం తెలిసిందే. ఐదు మ్యాచ్‌లలో కలిపి ఏకంగా 14 వికెట్లు కూల్చిన అతడి ఖాతాలో ఓ ఫైవ్ వికెట్ హాల్ కూడా ఉండటం విశేషం. ఈ క్రమంలో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు గెలిచిన వరుణ్.. ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ అయ్యాడు. అయితే, వారికన్‌తో పోటీలో వెనుకబడి విజేతగా నిలవలేకపోయాడు.

విజేతగా బెత్ మూనీ

ఇక మహిళా క్రికెటర్ల విభాగంలో ఆస్ట్రేలియా వికెట్ కీపర్ బ్యాటర్ బెత్ మూనీ జనవరి నెలకు గానూ "ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు గెలుచుకుంది. ఇటీవల ఇంగ్లండ్‌తో యాషెస్ సిరీస్‌లో భాగంగా తన టెస్టు కెరీర్‌లో తొలి శతకం బాదిన ఆమె.. అంతకు ముందు టీ20 సిరీస్‌లో రెండు హాఫ్ సెంచరీలు నమోదు చేసింది. ఈ నేపథ్యంలో మూనీ ప్రదర్శనకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక అవార్డు వరించడం విశేషం.

వెస్టిండీస్ స్పిన్నర్ కరిష్మా రామ్‌హరాక్, అండర్-19 ప్రపంచకప్-2025లో అదరగొట్టిన 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ' తెలుగమ్మాయి గొంగడి త్రిషలను వెనక్కి నెట్టి మూనీ అవార్డును సొంతం చేసుకుంది.

కాగా అద్భుత ప్రదర్శన కనబరిచిన క్రికెటర్లకు అవార్డులు ఇచ్చే క్రమంలో ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ పురస్కారాన్ని ప్రవేశపెట్టింది. ప్రతి నెలా నామినేట్ అయిన ఆటగాళ్లకు వచ్చిన ఓట్ల ఆధారంగా విజేతను నిర్ణయించి.. అవార్డును ప్రదానం చేస్తారు.



# సెంచరీతో చెలరేగిన నాయర్, దూబే మెరుపులు

**రంజీ ట్రోఫీ 2024-25లో విదర్భ జట్టు జైత్రయాత్ర కొనసాగుతోంది. క్వార్టర్ ఫైనల్-2లో తమిళనాడుతో తలపడ్డ విదర్భ భారీ విజయం సాధించింది. నాగ్‌పూర్‌లో మంగళవారం ముగిసిన మ్యాచ్‌లో ఏకంగా 198 పరుగుల తేడాతో గెలిచి సెమీ ఫైనల్లో అడుగుపెట్టింది.**

కాగా సొంత మైదానం విదర్భ క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్‌లో శనివారం టాస్ గెలిచిన అక్షయ్ వాడ్కర్ బృందం తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లు అథర్వ టైడే(0), ధ్రువ్ షోరే(26)లతో పాటు వన్‌డౌన్ బ్యాటర్ ఆదిత్య ఠాక్రే(5) ఆకట్టుకోలేకపోయాడు. ఈ క్రమంలో మిడిలార్డర్‌లో డానిశ్ మాలేవర్(75) అర్ధ శతకంతో రాణించగా.. కరుణ్ నాయర్‌శతక్కొట్టాడు.

హర్ష్ దూబే హాఫ్ సెంచరీ

మొత్తంగా 243 బంతులు ఎదుర్కొన్న కరుణ్ 122 పరుగులు సాధించాడు. వీరిద్దరికి తోడుగా స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ హర్ష్ దూబే హాఫ్ సెంచరీ(69)తో మెరిశాడు. ఈ క్రమంలో విదర్భ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 353 పరుగులకు ఆలౌట్ అయింది. తమిళనాడు బౌలర్లలో సోనూ యాదవ్, విజయ్ శంకర్ మూడేసి వికెట్లు దక్కించుకోగా.. మొహమ్మద్ రెండు, అజిత్ రామ్, మొహమద్ అలీ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు.

తమిళనాడు బ్యాటర్లు విఫలం

అనంతరం బ్యాటింగ్‌కు దిగిన తమిళనాడుకు శుభారంభం లభించలేదు. ఓపెనర్లు మొహమద్ అలీ(4), నారాయణ్ జగదీశన్(22)తో పాటు.. సాయి సుదర్శన్(7), బూపతి కుమార్(0) విఫలమయ్యారు. ఈ క్రమంలో ఆండ్రీ సిద్దార్థ్(65) ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేయగా.. హర్ష్ దూబే అతడిని పెవిలియన్‌కు పంపాడు.

మిగతావాళ్లలో ప్రదోష్ పాల్(48), సోనూ యాదవ్(32) మాత్రం ఫర్వాలేదనిపించగా.. తమిళనాడు 225 పరుగులకు తమ తొలి ఇన్నింగ్స్ ముగించింది. విదర్భ బౌలర్లలో ఆదిత్య ఠాక్రే ఐదు వికెట్లతో చెలరేగగా.. యశ్ ఠాకూర్, నచికేత్ భూటే రెండేసి వికెట్లు, హర్ష్ దూబే ఒక వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు.

కెప్టెన్ రాణించినా..

ఈ క్రమంలో 128 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన విదర్భ 272 పరుగులకు ఆలౌట్ అయింది. ఈసారి యశ్ రాథోడ్(112) శతకంతో చెలరేగగా.. హర్ష్ దూబే మరోసారి హాఫ్ సెంచరీ(64) సాధించాడు. ఇక తమిళనాడు బౌలర్లలో కెప్టెన్ సాయి కిషోర్ ఐదు వికెట్ల ప్రదర్శన నమోదు చేశాడు.

అనంతరం 401 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన తమిళనాడు.. మంగళవారం నాటి ఆటలో భాగంగా 202 పరుగులకే కుప్పకూలింది. ప్రదోష్ పాల్(53), సోనూ యాదవ్(57) అర్ధ శతకాలతో రాణించగా.. మిగతా వాళ్లంతా కనీసం ఇరవై పరుగుల మార్కు కూడా అందుకోలేకపోయారు.



# బుమ్రాపై నేడు నిర్ణయం..

న్యూఢిల్లీ: ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీలో భారత స్టార్ పేసర్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా ఆడతాడా లేదా అనేది నేడు తేలిపోతుంది. అతని ఫిట్‌నెస్ నివేదికను దృష్టిలో ఉంచుకొని బీసీసీఐ సెలక్టర్లు మంగళవారం నిర్ణయం తీసుకుంటారు. వెన్ను నొప్పితో బాధపడుతున్న బుమ్రాకు జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో ఇటీవలే స్కానింగ్ జరిగింది. దీనిపై డాక్టర్లు ఇచ్చే నివేదికను పరిశీలించిన అనంతరం సెలక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్ కలిసి ఒక నిర్ణయం తీసుకుంటారు. జనవరిలో ఆస్ట్రేలియాతో సిడ్నీతో జరిగిన చివరి టెస్టు తర్వాత బుమ్రా మళ్లీ బరిలోకి దిగలేదు. ఆ మ్యాచ్‌లోనూ నొప్పి కారణంగా రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయనే లేదు. అతను కనీసం ఐదు వారాల పాటు బౌలింగ్‌కు దూరంగా ఉండాలని వైద్యులు సూచించారు. ప్రకటించిన 15 మంది సభ్యుల భారత జట్టులో బుమ్రా కూడా ఉన్నాడు. అయితే స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగే చివరి వన్డేలో (బుధవారం) ఆడి అతను తన ఫిట్‌నెస్ నిరూపించుకుంటాడని భావించారు. అయితే ప్రస్తుత పరిస్థితి చూస్తే బుమ్రా ఈ మ్యాచ్ కూడా ఆడటం సందేహమే. చాంపియన్స్ ట్రోఫీ కోసం ఇప్పటికే ప్రకటించిన జట్టులో మార్పులు చేసుకునేందుకు 11వ తేదీ వరకు అవకాశం ఉంది. బుమ్రా సిద్ధంగా లేకపోతే ఢిల్లీ పేసర్ హర్షిత్ రాణాకు టీమ్‌లో స్థానం లభించవచ్చు. తాజాగా ఇంగ్లండ్‌తో సిరీస్‌లో రాణా తొలి రెండు వన్డేల్లో బరిలోకి దిగాడు.

# రిటైర్మెంట్ వీడి మళ్లీ బరిలోకి దిగనున్న భారత స్క్వాష్ స్టార్

దాదాపు ఏడాది క్రితం...భారత స్క్వాష్ స్టార్ సౌరవ్ ఘోషాల్ ఆటకు గుడ్‌బై చెప్పాడు. ప్రొఫెషనల్ స్క్వాష్ అసోసియేషన్ (పీఎస్‌ఏ) టూర్‌లో భాగంగా చికాగోలో జరిగిన విండీ సిటీ ఓపెన్‌లో ఆడిన తర్వాత అతను రిటైర్మెంట్ ప్రకటించాడు. అయితే 38 ఏళ్ల ఘోషాల్ ఇప్పుడు మళ్లీ ఆటగాడిగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యాడు.

రిటైర్మెంట్ వదిలి మైదానంలో పోటీ పడాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో గత నెలలో పీఎస్‌ఏలో సభ్యుడిగా తన పేరు నమోదు చేసుకున్న ఘోషాల్ చాలెంజర్ ఈవెంట్ ఆక్టేన్ సిడ్నీ క్లాసిక్‌లో బరిలోకి దిగుతున్నాడు. 'టోర్నీల కోసం చేసే ప్రయాణాలు, ఆ పోటీని నేను మళ్లీ ఆస్వాదించాలనుకుంటున్నా.

గత 20 ఏళ్లలో ఆటగాడిగా ఉన్నప్పుడు గడిపిన సమయంతో పోలిస్తే ఈ సారి 10 నెలల్లోనే అంతకంటే ఎక్కువ సమయంలో ఇంట్లో ఉన్నాను.

ఈ సమయంలో భార్యాపిల్లలతో సంతోషంగా గడిపా. కనీసం మరో మూడేళ్లు ఆడగల సత్తా నాలో ఉందని భావిస్తున్నా. విరామ సమయంలో నా కెరీర్‌ను విశ్లేషించేందుకు ప్రయత్నించా. కాబట్టే ఇంకా ఆడాలనిపించింది. ఈ రెండో భాగం మొదటిదానికంటే బాగుంటుందని ఆశిస్తున్నా' అని ఘోషాల్ చెప్పాడు.

భారత్ తరఫున ఆడాలని...

ఈ సారి పీఎస్‌ఏ టోర్నీలకంటే అంతర్జాతీయ ఈవెంట్లలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడమే తన మొదటి ప్రాధాన్యతగా అతను పెట్టుకున్నాడు. పురుషుల విభాగంలో భారత అత్యుత్తమ స్క్వాష్ ఆటగాడిగా గుర్తింపు తెచ్చుకున్న ఘోషాల్...



సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో కలిపి కామన్వెల్త్ క్రీడల్లో 1 రజతం, 2 కాంస్యాలు, ఆసియా క్రీడల్లో 2 స్వర్ణాలు, 2 రజతాలు, 5 కాంస్యాలు గెలుచుకున్నాడు.

భారత్ తరఫున దాదాపు అన్ని ఘనతలు అతని పేరిటే ఉన్నాయి. 'పీఎస్‌ఏ నుంచి రిటైర్ అయిన తర్వాత కూడా భారత్ తరఫున మాత్రం ఆడుతూ ఉండాలని భావించా. అయితే పీఎస్‌ఏలో కొనసాగితేనే జాతీయ జట్టు తరఫున ఎంపికయ్యే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని అర్థమైంది.

భారత్ తరఫున ఇంకా అత్యుత్తమ ప్రదర్శన ఇస్తాననే నమ్మకం ఉంది. కొన్ని నెలల క్రితమే నా శిక్షణను మళ్లీ ప్రారంభించా. ఆరంభంలో ఫిట్‌నెస్‌పై మాత్రమే దృష్టి పెట్టి ఆపై సాధన కొనసాగించా. దాదాపు ఆరు నెలల మైదానానికి దూరమై మళ్లీ ఆడటం అంత సులువు కాదు' అని ఘోషాల్ పేర్కొన్నాడు.